క్లుప్తంగా

పటిష్టంగా ఎన్నికల నియమావళి అమలు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కమిషనర్ అదితి సింగ్

తిరుపతి తుడా: ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయనున్నట్లు తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. ఎన్నికల నియామవళి అమలులో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వాటిని పక్కగా అమలు చేయాలని సూచించారు. తిమ్మినాయుడు పాలెం, జీవకోన, సంజయ్ గాంధీ కాలనీ, ఆటో నగర్, ఎస్టీవీ నగర్, తదితర ప్రాంతాల్లోని సచివాలయాల్లో ఎంసీసీ నిబంధనల మేరకు చేసిన ఏర్పాట్లను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నికలు కమిషన్ నిషేధించిన ఫొటోలు బ్యానర్లు వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది ఉన్నారు.

కుటుంబ వివాదాలు ఆపాదిస్తున్నారు

తిరుపతి కల్చరల్: ఒక కుటుంబలో జరుగుతున్న ఆస్తి వివాదాన్ని తనకు ఆపాదిస్తూ పత్రికల్లో వార్తలు రాయడం దుర్మార్గమని, వైఎస్ఆర్ సీపీ నాయకుడు కృష్ణ చైతన్య యాదవ్ తెలిపారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. వాస్తవానికి ఓ ఇంటి అమ్మకం వ్యవహారానికి తనకు ఎలాంటి సంబంధం లేదని, తన పేరు పెట్టి ఎలా వార్త రాస్తారని ఆయన ప్రశ్నించారు. తిరుపతి నగరంలోని శ్రీనివాసపురంలో కంకలపాటి శ్రీదేవి, ఆమె చిన్న కుమార్తె మధ్య కొంత కాలంగా ఆస్తి వివాహం జరుగుతోందన్నారు. ఈ క్రమంలో జరిగిన క్రయ విక్రయాలలో తన ప్రమేయం లేకపోయినా ఉన్నట్లు చూపుతూ కొన్ని పత్రికలు రాయడం మంచిది కాదని హెచ్చరించారు. సదరు పత్రికలపై పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ సీపీ నేతలు మురళిరెడ్డి, ప్రదీప్, శేఖర్ నాయుడు పాల్గొన్నారు.

శ్వాసకోశ వ్యాధులపై అప్రమత్తత అవసరం



డాక్టర్ సతీష్ దేవపట్లకు సత్కారం

తిరుపతి తుడా: నవజాత శిశువుల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ అన్నారు. రుయా చిన్నపిల్లల ఆసుపత్రిలో ఆదివారం శ్వాసకోశ వ్యాధులపై వైద్యులు, 108, నర్సింగ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవజాత శిశువుల్లో శ్వాస కోసం వ్యాధుల సమస్య అధికంగా ఉంటాయన్నారు. వాటిని ఆదిలోనే గుర్తించి తగు వైద్యం అందించాలన్నారు. న్యూయార్క్‌లోని వైద్య కళాశాలకు చెందిన నవజాత వైద్య నిపుణుడు డాక్టర్ సతీష్ దేవపట్ల మాట్లాడుతూ పొల్యూషన్, ఆహారపు అలవాట్లతో చంటి బిడ్డల్లోనూ ఈ సమస్య అధికంగా ఉంటుందన్నారు. డాక్టర్ మనోహర్, నియోనేటాలజిస్ట్ డాక్టర్ మౌనిక, డాక్టర్ కల్యాన్ చక్రవర్తి, డాక్టర్ రాజేష్, డాక్టర్ శివకుమార్, డాక్టర్ సుకన్య, డాక్టర్ స్పందన పాల్గొన్నారు.

కులం కాదు.. అభివృద్ధిని చూడండి

- మీ కోసం పనిచేసే సేవకుడిని అవుతా
- ఓట్లు కోసం టీడీపీ, జనసేన చెప్పే మాటలు నమ్మొద్దు
- ఆత్మీయ సమావేశాల్లో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



ఆత్మీయ సమావేశాల్లో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి మంగళం: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో కులాలను కాకుండా అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. తిరుపతి రెడ్డిరెడ్డి కాలనీలో కార్పొరేటర్ శైలజ ఆధ్వర్యంలో బ్రాహ్మణులు, గోవిందరాజుస్వామి ఆలయం వద్ద లావణ్య ఫొటో ఫ్రేమ్స్ శంకర్‌నాయుడు ఆధ్వర్యంలో కార్మికులతో ఆదివారం అభినయ్‌రెడ్డి ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో భూమన అభినయ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తిరుపతి రూపు రేఖలు మార్చాలన్న ఉద్దేశంతో రాజకీయ భవిష్యత్తుపై ఆలోచించలేదని, ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచించలేదని కేవలం అభివృద్ధే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమించానన్నారు. గత ప్రభుత్వాలు రాజకీయం, ఓట్లు పడవన్న భయంతో ఎన్నడూ తిరుపతి అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. అయితే తాను వాటిని ఆలోచించకుండా తిరుపతి నగరంలో 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లు నిర్మించి నగర ప్రజలతోపాటు వాహనదారులకు స్వర్గధామంగా మార్చామన్నారు. హైదరాబాద్‌కు ట్యాంక్‌బండ్ ఎలాగో తిరుపతికి వినాయకసాగర్ అలా అని చెప్పుకునేలా అభివృద్ధి చేసి నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతున్నామన్నారు. దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోక అవస్థలు పడుతున్న 22ఏను రద్దు చేయించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపామన్నారు. తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా మార్చేందుకు ఇప్పటికే అనేక చర్యలు చేపట్టామని, దీంతో పాటు ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే శ్రీవారి భక్తులు సైతం ఆశ్చర్యపోయేలా తిరుపతిని పరిశుభ్ర నగరంగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గెలిచిన తర్వాత ఐదేళ్లల్లో అందరితో శభాష్ అనిపించుకునేలా తిరుపతిని మరింతగా అభివృద్ధి చేసి చూపుతానే హామీ ఇచ్చారు. అయితే రానున్న ఎన్నికల్లో కేవలం ఓట్లు కోసం నోటికి వచ్చిన అబద్దాలు చెప్పి ప్రజలను మోసగించేందుకు టీడీపీ, జనసేన నాయకులు వస్తారని వారిని నమ్మవద్దని హెచ్చరించారు. ఇన్నేళ్లూ కనిపించని ప్రజలు ఎన్నికల సమయంలో మాత్రమే వచ్చి మీకు అవి చేస్తాం, ఇవి చేస్తామంటూ మాయమాటలు చెబుతారన్నారు. వారిని నమ్మకుండా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



అభినయ్‌రెడ్డిని శ్రీవారి జ్ఞాపికతో సత్కరిస్తున్న లావణ్య ఫొటో ఫ్రేమ్స్ అధినేత శంకర్‌నాయుడు

మూడు కాదు 30 పార్టీలు వచ్చినా గెలుస్తాం



వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగంలో పదవులు పొందిన వారిని సత్కరిస్తున్న సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ, ఎస్.ఖాదర్‌బాషా

- మీడియా సమావేశంలో వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నేతలు

తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో మూడు కాదు 30 పార్టీలు పొత్తులతో ఏకమై వచ్చినా రానున్న ఎన్నికల్లో అశేష ప్రజాదరణతో గెలిచేది సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డేనని వైఎస్ఆర్ సీపీ మైనారిటీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎంపికైన నేతలను ఆదివారం ఆర్‌సీ రోడ్డులోనున్న షాదీమహల్ ఫంక్షన్ హాల్లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎస్.ఖాదర్ బాషా, షేక్ మగ్దూం మొహిఉద్దీన్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎండీ. రఫీ హిందూస్థానీ, సయ్యద్ గఫూర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్దానీ బాషా, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు షేక్ ఖాదర్‌బాషా, ఎస్.అల్తాఫ్, జిల్లా ఉపాధ్యక్షురాలు షర్మిలమ్మ, జిల్లా కార్యదర్శి ఎస్.ఫరీద్‌బాషాలను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు పెద్ద పీట వేసి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేశారన్నారు. విద్య, వైద్య, రాజకీయ రంగాల్లో ముస్లింలకు అనేక అవకాశాలు కల్పించి సమాజంలో వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అంతేకాక కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రంలో అమలు చేయకుండా సంక్షేమం దిశగా నడిపి మైనారిటీల పక్షపాతిగా వైఎస్ జగన్ నిలిచారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తరహాలో తిరుపతిలో ప్రజల సంక్షేమంతోపాటు ముస్లింల అభ్యున్నతిపై ప్రత్యేక చొరవ చూపుతూ వారికి నామినేటెడ్ పదవులు కల్పించడంతోపాటు వారికి అండగా నిలుస్తున్నది భూమన కుటుంబమని స్పష్టం చేశారు.

ముస్లింలను దగా చేస్తున్న కూటమి

ముస్లింలను దగా చేసే సీఏఎన్‌ఆర్‌సీని అమలు చేస్తున్న బీజేపీతో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పొత్తు పెట్టుకుని అధికార దాహంతో మరోసారి దగా చేసే కుట్రకు పాల్పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారి అధికార దాహ రాజకీయ కుట్రలకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ముస్లింల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే, టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో రెండో సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవడంతో పాటు తిరుపతి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి విజయానికి ముస్లింలు ఐక్యతతో వారి విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ముస్లిం పెద్దలు, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ ఎస్.ఖాసీం, చోటాబాయ్, షేక్ మహ్మద్ రసూల్, జిల్లా వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షుడు షేక్ సిరాజ్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాన్ ఫరీద్, పఠాన్ సాహి అమీన్ ఎస్.మహ్మద్‌బాషా, ఇనయ్ తుల్లా, షేక్ చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఎవర్‌గ్రీన్ హీరోలు... పెయింటర్లు



నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

తిరుపతి రూరల్: తమ అద్భుత నైపుణ్యాలతో కళాఖండాలను సృష్టించే పెయింటింగ్ కళాకారులు ఎవర్‌గ్రీన్ హీరోలు అని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని అగ్రహారంలో జై హనుమాన్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఆదివారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో కళాకారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కళాకారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 150 మంది సభ్యులు ఉన్నట్లు వారు తెలిపారు. సైన్ బోర్డులు, బ్యానర్లు, బొమ్మలు గీయడం, ఇంటీరియర్ డిజైన్ చేయడం తదితర పనులు చేస్తామని వివరించారు. ఏ అవసరం ఉన్నా అండగా ఉంటామని మోహిత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులు ధిక్కరిస్తున్నారు

తిరుపతి కల్చరల్: అర్బన్ మండలం, మంగళం గ్రామ లెక్క దాఖలా సర్వేనెంబర్ 76లోని స్థలంపై హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ధిక్కరించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకోవాలని మిట్ట గాంధీపురానికి చెందిన ఓం కార్తికేయన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సర్వేనెంబర్ 76లో తన నానమ్మ తత్తమంచి పద్మావతమ్మకు ఎస్ఆర్ నెంబర్ 17/11ఏ, 1981 ద్వారా 1982లో సెటిల్‌మెంట్ పట్టా మంజూరు చేశారన్నారు. సెటిల్‌మెంట్ పట్టాపై ప్రభుత్వానికి, తమకు 42 ఏళ్ల పాటు కోర్టులో సెటిల్‌మెంట్ వ్యాజ్యం నడిచి, పట్టాగా నిర్ధారించారన్నారు. అయితే ఈ నెల 15వ తేదీన కొందరు మీడియా వ్యక్తులుగా హేమాద్రి, నిర్మల, నగీమా, జయంతి తదితరులు దౌర్జన్యంగా తమ ఆధీనంలో ఉన్న స్థలంలో గది నిర్మించారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, పోలీసులకు ఆక్రమణదారులు ఎలాంటి డాక్యుమెంట్ చూపలేదన్నారు. అక్రమంగా ప్రవేశించిన సదురు వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు విజయ్, సురేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపద గేయాలు



జానపద గేయాలను ఆలపిస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన జానపద గేయాలు ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన సంస్కృతి కళా సంస్థ మహిళా అభ్యుదయంపై అవగాహన అంశంగా జానపద గేయాలను ఆలపించారు. ఇందులో భాగంగా గుండెల్లో బలం ఉన్నంత మనకు, మహిళా మహిళా ఎన్ని రూపాల్లో, కలత ఏలనమ్మ ఓ వనిత, అక్కలారా, చెల్లెలారా దగాపడ్డ వనితలారా, పల్లె మేలుకోవాలి ప్రతి ఇల్లు, ఓ కొండల్లో కోయిల పాట, నేడే శుభోదయం మహిళలకు వంటి పాటలను కళాకారులు సహదేవ నాయుడు, కలకోట రెడ్డప్ప, దొరస్వామి, లీలావతి, నీలిమ, గీత, హరినాథ్ శ్యాంబోలో, నాగమణి, అమరి సుబ్రమణ్యం, మునిరత్నం చక్కగా ఆలపించారు. మహిళా అభ్యున్నతి కోసం వారు ఆలపించిన గేయాలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అండగా ఉంటా

- ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టండి
- తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి



మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: బ్రాహ్మణులకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, ఎన్నికల్లో తనను ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం రెడ్డి రెడ్డి కాలనీలోని శ్రీవెంకట గాయత్రి సేవా ట్రస్ట్ కార్యాలయంలో బ్రాహ్మణులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డెప్యూటీ మేయర్‌గా నగర అభివృద్ధి కోసం ఇతోధికంగా పనిచేశానని తెలిపారు. రెండన్నరేళ్లలోనే మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం, ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటు, కూడళ్ల సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్టు వివరించారు. తాను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. మోసపూరిత మాటలతో మభ్యపెట్టే రాజకీయాలు తనకు తెలియవని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, స్థానికుడిగా ప్రజల సంక్షేమాన్ని కాంక్షించడమే తెలుసన్నారు. రోబోయే రోజుల్లో తిరుపతికి ఐటీ రంగాన్ని తీసుకొచ్చి తద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తిరుపతిని పరిశుభ్ర, నేర రహిత నగరంగా రూపొందించడం తన ముందున్న ప్రాధాన్యతలని తెలిపారు. ఇందులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. శ్రీవెంకటగాయత్రి సేవా ట్రస్ట్ చైర్మన్ సీఏ ఆర్‌కే.శేషగిరిరావు మాట్లాడుతూ తిరుపతి నగర అభివృద్ధికి శ్రమిస్తున్న భూమన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ, దొరైరాజ్, శమంతకమణి, ద్రాక్షాయణి, పి.పద్మావతి, కామేశ్వరరావు, రాజ్యలక్ష్మి, భాగవతుల జయలక్ష్మి, కుమారస్వామి, సుబ్బారావు పాల్గొన్నారు.

యువత ప్రకృతితో మమేకం కావాలి



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భూమన్, అతిథులు

తిరుపతి సిటీ: యువత ప్రకృతితో మమేకమైనప్పుడే అద్భుతాలు సృష్టిస్తారని శ్వేత డైరెక్టర్ భూమన సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. ఎస్వీయూ సెనేట్ హాల్‌లో ఆదివారం తిరుపతి అడ్వెంచర్ ట్రెక్కర్స్ సంస్థ ఆధ్వర్యంలో వివేక్ రచించిన లంకమల దారుల్లో అనే పుస్తక పరిచయ సభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అడవుల్లో ట్రెక్కింగ్ అనేది ప్రకృతికి మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందన్నారు. ట్రెక్కింగ్‌ను ఉద్యమంలా తీసుకువచ్చిన వివేక్ లంకమల ఆదర్శనీయులన్నారు. ప్రకృతితో ఉన్న అనుబంధంతో సమాజంలోని దుష్టశక్తులను ఎదుర్కొనే శక్తి మానవునికి లభిస్తుందన్నారు. సీపీఎం నాయకులు కందారపు మురళి, రచయిత వివేక్ లంకమల, శివరాచర్ల, బీవీ రమణ, పేటశ్రీ, పుష్యమిత్ర, రచయితలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



పూర్వ విద్యార్థులతో డాక్టర్ ఆర్‌వీ కుమార్

తిరుపతి తుడా: స్విమ్స్ అల్లైట్ హెల్త్ సైన్స్ విభాగం పూర్వ(1993 బ్యాచ్) విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం నిర్వహించారు. స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మురళీకృష్ణ, జనరల్ సెక్రటరీ రామమూర్తి, ఎర్రంరెడ్డి, డాక్టర్ మధుబాబు, ఉష, ముద్దుకృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగుల క్రికెట్ విజేత మస్తాన్ జట్టు



విజేత జట్టుకు ట్రోఫీని అందిస్తున్న చీర్ల కిరణ్


తిరుపతి(అలిపిరి): టీటీడీ వార్షిక క్రీడాపోటీలు–2024లో భాగంగా ఆదివారం స్థానిక తారకరామా స్టేడియంలో రసవత్తరంగా సాగిన క్రికెట్ పోటీల్లో మస్తాన్ జట్టు విజేతగా నిలిచింది. కోదండ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంకు, టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్ తన సొంత నిధులతో మొదటి సారి విజేత మస్తాన్ జట్టుకు రోలింగ్ ట్రోఫీ, రన్నర్స్‌కు ట్రోఫీ అందజేశారు. విజేతలను అభినందించారు.

భక్తగిరులపై భానుని భగభగలు

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమలలో నిత్యం చల్లగా ఉంటుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్న నేపథ్యంలో తిరుమలగిరులపై సైతం భానుని భగభగలు తప్పడం లేదు. ఈ క్రమంలో భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. వేసవి దృష్టిలో ఉంచుకొని టీటీడీ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయి. –సాక్షి, ఫొటోగ్రాఫర్, తిరుపతి



శ్రీవారి ఆలయమాడవీధుల్లో భక్తులకు కాళ్లు కాలకుండా నీరు చల్లుతున్న ట్యాంకర్లు







వేడిమికి కుళాయి నీరు గుండుపై పోసుకుంటున్న భక్తులు, వేడికి తలపై టవల్‌తో వెళుతున్న భక్తులు, చంటి పిల్లలతో పరుగులు తీస్తున్న భక్తులు














వేడికి కాళ్లు కాలుతుండడంతో పరుగులు తీస్తున్న భక్తులు, చిన్నారులు, ఆలయం వద్ద నాదనీరాజనం ముందు జర్మన్ షెడ్‌లో సేదదీరుతున్న భక్తులు

మల్లవరం టు కశ్మీర్... మన మస్క్‌మెలన్

- మల్లవరం కర్బూజాకు జమ్మూలో భలే డిమాండ్
- మల్చింగ్ షీట్, డ్రిప్ సబ్సిడీ పరికరాలతో ప్రభుత్వ ప్రోత్సాహం
- టన్నుకు రూ.20వేలకు పైగా చెల్లింపులు
- ఎకరం 14–18టన్నులు దిగుబడి
- ఎకరం రాబడి రూ.2.80 నుంచి రూ.3.20లక్షలు



రేణిగుంట మండలం మల్లవరంలో సాగుచేసిన తెల్ల కర్బూజా పంట



మల్లవరం నుంచి జమ్మూకశ్మీర్‌కు ఎగుమతి చేస్తున్న మస్క్‌మెలన్(తెల్లకర్బూజా)


తిరుపతి అర్బన్: పంటల సాగుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. విత్తనాలు, ఎరువులు రాయితీలతో పంపిణీ చేయడం నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకున్నట్లు పనిచేస్తోంది. రైతులకు పెట్టుబడిగా వైఎస్ఆర్ రైతు భరోసా, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు ప్రమాద బీమా ప్రభుత్వం ప్రీమియం చెల్లించి అండగా నిలుస్తోంది. రాయితీలతో ట్రాక్టర్లు, వరికోత యంత్రాలకు చెందిన పనిముట్లు అందిస్తోంది. వ్యవసాయ రంగంతోపాటు ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖ. ఉద్యానశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

- సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా నీటి ఆదా కోసం బిందు సేద్యం(డ్రిప్), స్ప్రింక్లర్లు(తుంపర్లు)తో పంటలు పండించడానికి రెండేళ్ల కాలంలో 90శాతం రాయితీలతో 8వేల ఎకరాలకు వివిధ పరికరాలను జిల్లాలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది.

జమ్మూకశ్మీర్‌కు...

మల్లవరం నుంచి మస్క్ మెలన్ ఎగుమతి సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా రేణిగుంట మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన లోకారెడ్డి ఆనే రైతు మస్క్ మెలన్(తెల్లకర్బూజా)పంటను ఐదు ఎకరాల్లో సాగుచేశారు. ఎకరం సాగుకు రూ.1.10లక్షల చొప్పున ఐదు ఎకరాలకు రూ.5.50లక్షలు ఖర్చుచేశారు. అయితే తెల్లకర్బూజాకు జమ్మూకశ్మీర్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఏపీలోని తెల్లకర్బూజాను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఎకరం 20 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.14 వేలు రేటుతో కొనుగోలు చేశారు. దీంతో ఎకరానికి రూ.2.80లక్షలు చొప్పున ఐదు ఎకరాలకు రూ.14 లక్షలు రాబడి చేకూరింది.

ప్రభుత్వ సాయంతోనే ప్రయోజనం..



రాష్ట్ర ప్రభుత్వ సాయంతోనే తెల్ల కర్బూజాను సాగు చేశాం. అవసరం అయిన మేరకు మా ఐదు ఎకరాల్లో పంటలు సాగు చేయడానికి నీళ్లు లేవు.అయితే నీటి ఆదా కోసం 9 0శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందించారు. దీనికి తోడు పంట దిగుబడి బాగా వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో మంచి డిమాండ్ ఉండడంతో టన్ను రూ.20 వేలు ధర పలికింది. దీంతో మంచి రాబడి వచ్చింది. ప్రభుత్వం చేసిన సాయంతో రైతులు సంతోషంగా ఉన్నారు.

– లోకారెడ్డి, మల్లవరం గ్రామం, రైతు

క్లుప్తంగా

శాస్త్రోక్తంగా తిరుపతి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట


ప్రత్యేక అలంకరణలో తిరుపతి గంగమ్మ

భాకరాపేట: మండలంలోని జంగావాండ్లపల్లె పంచాయతీ చినిగేపల్లి గ్రామంలో శాస్త్రోక్తంగా తిరుపతి గంగమ్మ విగ్రహ ప్ర తిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామ ప్రజ ల చేతుల మీదుగా విగ్రహాన్ని వేద మంత్రోచ్చారణ మధ్య అర్చకులు ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూ జలు నిర్వహించి, ప్రత్యేక అలంకరణ అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి దంపతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు


జంగావాండ్లపల్లె పంచాయతీలో పోస్టర్లు తొలగిస్తున్న అధికారులు

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల్లో రాజకీయ పోస్టర్లు, బ్యానర్లు తొలగింపులో అధికారులు నిమగ్నం అయ్యారు. శనివారం నుంచి ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో ఆదివారం ఉదయం నుండి గ్రామాల్లో పర్యటిస్తూ వైఎస్ఆర్ సీపీ, తెలుగుదేశం, జనసేన, బీజేపీలకు సంబంధించిన పోస్టర్లు తొలగించారు. నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. శిలాఫలకాలకు సైతం ముసుగులు వేశారు. మండల స్థాయి అధికారి, సచివాలయ సిబ్బంది, గ్రామ సేవకులు సహాయంతో పోస్టర్లు, బ్యానర్లు తొలగించే పని చేపట్టారు.

బ్రాహ్మణపట్టులో ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు


బ్రాహ్మణపట్టులో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

తిరుపతి రూరల్: శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపట్టు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండో రోజు ఆదివారం వలంటీర్లు గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చేపట్టాల్సిన చర్యలు, శుభ్రత–పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాల్లో చెత్తను ఎత్తారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకు లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీటీడీ ఉద్యోగుల క్రికెట్ విజేత మస్తాన్ జట్టు

తిరుపతి(అలిపిరి) : టీటీడీ వార్షిక క్రీడాపోటీలు–2024లో భాగంగా ఆదివారం స్థానిక తారక రామా స్టేడియంలో రసవత్తరంగా సాగిన క్రికెట్ పోటీల్లో మస్తాన్ జట్టు విజేతగా నిలిచింది. కోదండ జట్టు రన్నర్స్‌గా నిలిచింది. మొదట టాస్ గెలిచిన మస్తాన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 15 ఓవర్లలో కోదండ జట్టుపై మస్తాన్ జట్టు 165/3 పరుగుల తేడాతో విజయం సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కోదండ జట్టు 15 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసి ఓడిపోయింది. టీటీడీ ఎంప్లాయీస్ బ్యాంకు, టీటీడీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చీర్ల కిరణ్ తన సొంత నిధులతో మొదటిసారి విజేత మస్తాన్ జట్టుకు రోలింగ్ ట్రోఫీ, రన్నర్స్‌కు ట్రోఫీ అందజేసి అభినందించారు.

ఎవర్‌గ్రీన్ హీరోలు... పెయింటర్లు


నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న పెయింటర్లు

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

తిరుపతి రూరల్: తమ అద్భుత నైపుణ్యాలతో కళాఖండాలను సృష్టించే పెయింటింగ్ కళాకారులు ఎవర్‌గ్రీన్ హీరోలు అని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీ పరిధిలోని అగ్రహారంలో జై హనుమాన్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ఆదివారం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో కళాకారులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కళాకారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 150 మంది సభ్యులు ఉన్నట్లు వారు తెలిపారు. సైన్ బోర్డులు, బ్యానర్లు, బొమ్మలు గీయడం, ఇంటీరియర్ డిజైన్ చేయడం తదితర పనులు చేస్తామని వివరించారు. ఏ అవసరం ఉన్నా అండగా ఉంటామని మోహిత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ పెయింటింగ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు


కవాతు నిర్వహిస్తున్న పారామిలిటరీ బలగాలు

చంద్రగిరి: రానున్న సాధారణ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకోనున్నట్లు చంద్రగిరి సీఐ రామయ్య తెలిపారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆదివారం చంద్రగిరికి 60 మంది పారా మిలిటరీ సిబ్బంది విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వారికి పలు సూచనలు అందించారు. అనంతరం పారా మిలిటరీతో కలసి మండల పరిధిలోని ఐతేపల్లి, అగరాల, ఏ.రంగంపేట, రామిరెడ్డిపల్లిలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల్లో సాధారణ ఎన్నికల నేపథ్యంలో కవాతును నిర్వహించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లా పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గంలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ బూత్‌లను గుర్తించామన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్ ప్రత్యేక మొబైల్ టీంలను రంగంలోకి దించారన్నారు. వీటిలో పెట్రోలింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టేయింగ్ సెర్వలేజ్ టీంలతో పాటు రెవెన్యూ, ఐటీశాఖ అధికారుల కూడా పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెక్‌పోస్టులను కూడా ఏర్పాటు చేశామని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రవీంద్ర నాయక్, అనిత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

యువత ప్రకృతితో మమేకం కావాలి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న భూమన్, అతిథులు

తిరుపతి సిటీ: యువత ప్రకృతితో మమేకమైనప్పుడే అద్భుతాలు సృష్టిస్తారని శ్వేత డైరెక్టర్ భూమన సుబ్రమణ్యంరెడ్డి తెలిపారు. ఎస్వీయూ సెనేట్ హాల్‌లో ఆదివారం తిరుపతి అడ్వెంచర్ ట్రెక్కర్స్ సంస్థ ఆధ్వర్యంలో వివేక్ రచించిన లంకమల దారుల్లో అనే పుస్తక పరిచయ సభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అడవుల్లో ట్రెక్కింగ్ అనేది ప్రకృతికి మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందన్నారు. యువత ప్రకృతిని ప్రేమించి లోతైన ఆలోచలతో పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రెక్కింగ్‌ను ఉద్యమంలా తీసుకువచ్చిన వివేక్ లంకమల ఆదర్శనీయులన్నారు. ఆయన ఐటీ రంగంలో ఉద్యోగం చేస్తూ ట్రెక్కింగ్‌ను ప్రవృత్తిగా చేసుకుని అన్వేషణ, పరిశోధనలు చేసి సమాజానికి ప్రాచీన కాలపు అద్భుతాలను తెలియజేయడం అభినయందనీయమన్నారు. తాను 30 ఏళ్ల పాటు ట్రెక్కింగ్ చేస్తున్నానని, వెళ్లి ప్రాంతానికి తిరిగి వెళ్లితే అందులో మళ్లీ ఏదో కొత్తదనం తారసపడుతోందన్నారు. ప్రకృతితో ఉన్న అనుబంధంతో సమాజంలోని దుష్టశక్తులను ఎదుర్కొనే శక్తి మానవునికి లభిస్తుందన్నారు. అనంతరం అతిథులతో కలిసి ఆయన లంకమల దారుల్లో అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కందారపు మురళి, రచయిత, వివేక్ లంకమల, శివరాచర్ల, బీవీ రమణ, పేటశ్రీ, పుష్యమిత్ర, పెద్ద సంఖ్యలో రచియితలు, ట్రెక్కింగ్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

తిరుపతి తుడా: స్విమ్స్ అల్లైట్ హెల్త్ సైన్స్ విభాగం పూర్వ(1993 బ్యాచ్) విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం నిర్వహించారు. స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమానికి స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మురళీకృష్ణ, జనరల్ సెక్రటరీ రామమూర్తి, ఎర్రంరెడ్డి, డాక్టర్ మధుబాబు, ఉష, ముద్దుకృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు అండగా ఉంటా


మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: బ్రాహ్మణులకు అండగా నిలిచి, వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, ఎన్నికల్లో తనను ఆదరించి అభివృద్ధికి పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం రెడ్డి రెడ్డి కాలనీలోని శ్రీవెంకట గాయత్రి సేవా ట్రస్ట్ కార్యాలయంలో బ్రాహ్మణులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ డెప్యూటీ మేయర్‌గా నగర అభివృద్ధి కోసం ఇతోధికంగా పనిచేశానని తెలిపారు. రెండున్నరేళ్లలోనే మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం, ఫ్రీ లెఫ్ట్‌ల ఏర్పాటు, కూడళ్ల సుందరీకరణ తదితర పనులు చేపట్టినట్టు వివరించారు. తాను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్టు కనిపిస్తోందన్నారు. మోసపూరిత మాటలతో మభ్యపెట్టే రాజకీయాలు తనకు తెలియవని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, స్థానికుడిగా ప్రజల సంక్షేమాన్ని కాంక్షించడమే తెలుసన్నారు. రోబోయే రోజుల్లో తిరుపతికి ఐటీ రంగాన్ని తీసుకొచ్చి తద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. తిరుపతిని పరిశుభ్ర, నేర రహిత నగరంగా రూపొందించడం తన ముందున్న ప్రాధాన్యతలని తెలిపారు. ఇందులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. శ్రీవెంకటగాయత్రి సేవా ట్రస్ట్ చైర్మన్ సీఏ ఆర్కే.శేషగిరిరావు మాట్లాడుతూ కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ, తిరుపతి నగర అభివృద్ధికి శ్రమిస్తున్న భూమన కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శైలజ, దొరైరాజ్, శమంతకమణి, ద్రాక్షాయణి, పి.పద్మావతి, కామేశ్వరరావు, రాజ్యలక్ష్మి, భాగవతుల జయలక్ష్మి, కుమారస్వామి, సుబ్బారావు పాల్గొన్నారు.

అన్నదాతలకు అన్నదానం


అన్నదానం చేస్తున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు

చంద్రగిరి: వారపు సంతలో వ్యాపారాలు చేసుకునే రైతన్నలకు, వ్యాపారులకు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 నుంచి 4 గంటల వరకు సుమారు వెయ్యి మందికి భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పార్టీ డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మండల కన్వీనర్ మస్తాన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా ప్రతి అదివారం సంతలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వ్యాపారాలు చేసుకునే వర్తకులు, రైతులు మధ్యాహ్నం ఆకలితో పస్తులుండకూడదనే ఉద్దేశంతో తమ నాయకులు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సంకల్పించారన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఆదివారం రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, ఒడుగు వెంకటేష్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపద గేయాలు


జానపద గేయాలను ఆలపిస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన జానపద గేయాలు ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన సంస్కృతి కళా సంస్థ మహిళా అభ్యుదయంపై అవగాహన అంశంగా జానపద గేయాలను ఆలపించారు. ఇందులో భాగంగా గుండెల్లో బలం ఉన్నంత మనకు, మహిళా మహిళా ఎన్ని రూపాల్లో, కలత ఏలనమ్మ ఓ వనిత, అక్కలారా, చెల్లెలారా దగాపడ్డ వనితలారా, పల్లె మేలుకోవాలి ప్రతి ఇల్లు, ఓ కొండల్లో కోయిల పాట, నేడే శుభోదయం మహిళలకు వంటి పాటలను కళాకారులు సహదేవ నాయుడు, కలకోట రెడ్డప్ప, దొరస్వామి, లీలావతి, నీలిమ, గీత, హరినాథ్ శ్యాంబోలో, నాగమణి, అమరి సుబ్రమణ్యం, మునిరత్నం చక్కగా ఆలపించారు. మహిళా అభ్యున్నతి కోసం వారు ఆలపించిన గేయాలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సకు 24 మంది ఎంపిక


కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పాకాల: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఆదివారం చెన్నై శంకర నేత్రాలయం, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న 115 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే 24 మందిని కంటి శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరిని బుధవారం సాయంత్రం చెన్నై శంకర నేత్రాలయానికి తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేసి తిరిగి శుక్రవారం తీసుకొస్తారని లయన్స్‌క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల ప్లాటినం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు విజయ్‌బాబు, ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు, డీసీ రామయ్య, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు జయరామనాయుడు, దొరస్వామినాయుడు, జీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ ఉన్నత చదువులు చదవాలి


విద్యార్థులతో జడ్పీటీసీ, ఉపాధ్యాయులు, చెంగల్‌రెడ్డి

భాకరాపేట: ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎర్రావారిపాళెం జడ్పీటీసీ కరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఎర్రావారిపాళెం జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. వైఎస్ఆర్ సీపీ నాయకుడు చెంగల్‌రెడ్డి ప్రతి ఏడాది ఇస్తున్న విధంగా పదో తరగతిలో తొలి ఐదు స్థానాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.10 వేలు ఇవ్వడం ఆనవాయితీగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు బెస్ట్ విషెస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జానపద గేయాలు


జానపద గేయాలను ఆలపిస్తున్న కళాకారులు

చంద్రగిరి(తిరుచానూరు): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా తిరుచానూరు సమీపంలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన జానపద గేయాలు ఆకట్టుకున్నాయి. తిరుపతికి చెందిన సంస్కృతి కళా సంస్థ మహిళా అభ్యుదయంపై అవగాహన అంశంగా జానపద గేయాలను ఆలపించారు. ఇందులో భాగంగా గుండెల్లో బలం ఉన్నంత మనకు, మహిళా మహిళా ఎన్ని రూపాల్లో, కలత ఏలనమ్మ ఓ వనిత, అక్కలారా, చెల్లెలారా దగాపడ్డ వనితలారా, పల్లె మేలుకోవాలి ప్రతి ఇల్లు, ఓ కొండల్లో కోయిల పాట, నేడే శుభోదయం మహిళలకు వంటి పాటలను కళాకారులు సహదేవ నాయుడు, కలకోట రెడ్డప్ప, దొరస్వామి, లీలావతి, నీలిమ, గీత, హరినాథ్ శ్యాంబోలో, నాగమణి, అమరి సుబ్రమణ్యం, మునిరత్నం చక్కగా ఆలపించారు. మహిళా అభ్యున్నతి కోసం వారు ఆలపించిన గేయాలకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో అభినందనలు తెలిపారు. అనంతరం కళాకారులను ఏఓ ఖాదర్‌వల్లీ సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, పప్పి, వరప్రసాద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తగిరులపై భానుని భగభగలు

ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం తిరుమలలో నిత్యం చల్లగా ఉంటుంది. అయితే రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్న నేపథ్యంలో తిరుమలగిరులపై సైతం భానుని భగభగలు తప్పడం లేదు. ఈ క్రమంలో భక్తులకు ఇక్కట్లు తప్పడం లేదు. వేసవి దృష్టిలో ఉంచుకొని టీటీడీ ఏర్పాటు చేసిన ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు కొంత ఉపశమనం కలిగిస్తున్నాయి. –సాక్షి, ఫొటోగ్రాఫర్, తిరుపతి


తిరుమల మాడవీధుల్లో భక్తులకు కాళ్లు కాలకుండా నీరు చల్లుతున్న ట్యాంకర్లు


వేడికి కుళాయి నీరు గుండుపై పోసుకుంటున్న భక్తులు, ఎండకు తలపై టవల్ వేసుకుని వెళుతున్న భక్తులు, చంటి పిల్లలతో పరుగులు తీస్తున్న భక్తులు


వేసవి ధాటికి కాళ్లు కాలుతుండడంతో పరుగులు తీస్తున్న భక్తులు, ఆలయం వద్ద జర్మన్ షెడ్‌లో సేదదీరుతున్న భక్తులు

మల్లవరం టు కశ్మీర్... మన మస్క్‌మెలన్

- మల్లవరం కర్బూజాకు జమ్మూలో భలే డిమాండ్
- మల్చింగ్ షీట్, డ్రిప్ సబ్సిడీ పరికరాలతో ప్రభుత్వ ప్రోత్సాహం
- టన్నుకు రూ.20వేలకు పైగా చెల్లింపులు
- ఎకరం 14–18టన్నులు దిగుబడి
- ఎకరం రాబడి రూ.2.80 నుంచి రూ.3.20లక్షలు


రేణిగుంట మండలం మల్లవరంలో సాగుచేసిన తెల్ల కర్బూజా పంట


మల్లవరం నుంచి జమ్మూకశ్మీర్‌కు ఎగుమతి చేస్తున్న మస్క్‌మెలన్(తెల్లకర్బూజా)

తిరుపతి అర్బన్: పంటల సాగుకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. విత్తనాలు, ఎరువులు రాయితీలతో పంపిణీ చేయడం నుంచి ధాన్యం కొనుగోలు చేయడం వరకు ప్రభుత్వమే బాధ్యత తీసుకున్నట్లు పనిచేస్తోంది. రైతులకు పెట్టుబడిగా వైఎస్ఆర్ రైతు భరోసా, నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు ప్రమాద బీమా ప్రభుత్వం ప్రీమియం చెల్లించి అండగా నిలుస్తోంది. రాయితీలతో ట్రాక్టర్లు, వరికోత యంత్రాలకు చెందిన పనిముట్లు అందిస్తోంది. వ్యవసాయ రంగంతోపాటు ఉద్యానశాఖ, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖ. ఉద్యానశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోంది.

- సూక్ష్మనీటి సాగు పథకం ద్వారా నీటి ఆదా కోసం బిందు సేద్యం(డ్రిప్), స్ప్రింక్లర్లు(తుంపర్లు)తో పంటలు పండించడానికి రెండేళ్ల కాలంలో 90శాతం రాయితీలతో 8వేల ఎకరాలకు వివిధ పరికరాలను జిల్లాలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందించింది.

జమ్మూకశ్మీర్‌కు...

మల్లవరం నుంచి మస్క్ మెలన్ ఎగుమతి సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా రేణిగుంట మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన లోకారెడ్డి అనే రైతు మస్క్ మెలన్(తెల్లకర్బూజా)పంటను ఐదు ఎకరాల్లో సాగుచేశారు. ఎకరం సాగుకు రూ.1.10లక్షల చొప్పున ఐదు ఎకరాలకు రూ.5.50లక్షలు ఖర్చుచేశారు. అయితే తెల్లకర్బూజాకు జమ్మూకశ్మీర్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ఏపీలోని తెల్లకర్బూజాను పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. ఎకరం 20 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.14 వేలు రేటుతో కొనుగోలు చేశారు. దీంతో ఎకరానికి రూ.2.80లక్షలు చొప్పున ఐదు ఎకరాలకు రూ.14 లక్షలు రాబడి చేకూరింది.

ప్రభుత్వ సాయంతోనే ప్రయోజనం..



రాష్ట్ర ప్రభుత్వ సాయంతోనే తెల్ల కర్బూజాను సాగు చేశాం. అవసరం అయిన మేరకు మా ఐదు ఎకరాల్లో పంటలు సాగు చేయడానికి నీళ్లు లేవు.అయితే నీటి ఆదా కోసం 9 0శాతం రాయితీతో డ్రిప్ పరికరాలను అందించారు. దీనికి తోడు పంట దిగుబడి బాగా వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో మంచి డిమాండ్ ఉండడంతో టన్ను రూ.20 వేలు ధర పలికింది. దీంతో మంచి రాబడి వచ్చింది. ప్రభుత్వం చేసిన సాయంతో రైతులు సంతోషంగా ఉన్నారు.

– లోకారెడ్డి, మల్లవరం గ్రామం, రైతు